# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 266 (కాంప్లిమెంటరీ కాపీ) 13-6 - 2024 పేజీలు : 14

Digital Edition


# బాబుకు పట్టాభిషేకం

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది.



- ఏపిలో చంద్రోదయం
- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- సిఎంగా చంద్రబాబు ప్రమాణం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు
- కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు

వివరాలు 2లో



# నేడు ఇటలీ పర్యటనకు ప్రధాని మోడీ

## జి7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని



న్యూఢిల్లీ,

:మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాక మోదీ తొలి విదేశీ పర్యటన ఖరారైంది. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి.. గురువారం ప్రధాని మోదీ ఇటలీ వెళ్లనున్నారు . జూన్ 13 నుంచి 15వరకు ఇటలీలోని అపులియా ప్రాంతంలోని జి7 సదస్సు జరనుంది. ఈ పర్యటనలో భారత్, ఇటలీ మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కూడా చర్చించనున్నట్లు ఇటలీలోని భారత రాయబారి వాణీ రావు తెలిపారు. జి7 సదస్సుకు ప్రధాని మోదీతో పాటు అమెరికా, ఫ్రాన్స్, జపాన్, కెనడా, బ్రిటన్, జర్మనీ దేశాల నేతలు హాజరుకానున్నారు. జూన్ 13,14 తేదీల్లో గ్రూప్ ఆఫ్ సెవెన్ సమావేశానికి భారత్ ప్రధాని హోదాలో మోదీ హాజరుకానున్నారు. లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన తర్వాత జార్జియా మెలోని మోదీకి అభినందనలు తెలిపారు. ఉ7 సమ్మిట్ 2024 జూన్ 13 నుంచి15 తేదీలలో అపులియాలోని బోర్గో ఎగ్నాజియాలో నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఫ్రాన్స్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్‌కు చెందిన ఫ్యూమియో కిషిసా మరియు జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలుస్తోంది.

# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

## విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు.



వార్త 2లో



# గూపులంటూ తిరిగితే తోకలు కత్తిరిస్తాం

- పని లో పోటీ పాడుదాం
- కూర్చునే సీటులో కాదు
- దేవాదులతో ప్రతీ గ్రామానికి
- సాగు నీరు అందిస్తా
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే
- కడియం శ్రీహరి

వార్త 2లో

# బాధ్యతలు స్వీకరించిన నిర్మలా సీతారామన్

## తొలి మహిళా ఆర్థిక మంత్రిగా రికార్డు

న్యూఢిల్లీ,



నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థికమంత్రిగా మోడీ కెబినెట్‌లో మరోసారి చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో వరుసగా రెండోసారి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిమహిళగా నిర్మలా రికార్డుకెక్కారు. బుధవారం ఉదయం నార్త్ బ్లాక్‌కు చేరుకున్న ఆమెకు ఆర్థికశాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈరోజు ఆమె ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి ఆర్థికమంత్రిగా నిర్మలా వచ్చేనెలలో 2024-25బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, నిర్మలా 2014 మోడీ తొలిసారి ప్రధాని అయినప్పుడు ఆయన కేబినెట్‌లో పరిశ్రమలు, వాణిజ్యశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2017లో రక్షణశాఖ బాధ్యతలు చేపట్టారు. ఇక 2019లో మోడీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా నిర్మలాకు చోటు దక్కింది. ఇప్పుడు మూడోసారి మోడీ మంత్రివర్గంలో నిర్మలా ఆర్థికమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు బెయిల్ తిరస్కరణ

హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని, కేసులో సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. నిందితులను విచారించాల్సి ఉందని, వారికి బెయిల్ మంజూరు చేయొద్దని ప్రభుత్వ తరుపు న్యాయవాది వాదించారు. ఆయన వాదనలతో ఏకీభవించిన కోర్టు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ప్రస్తుతం వీరు చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మార్చి 10న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును అరెస్టు చేశారు.



# నగరంలో వర్షాలతో జాగ్రత్త

## నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి

## అధికారులకు మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,



జీహెచ్ఎంసీ అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలం సందర్భంగా తీసుకున్న జాగ్రత్తల గురించి జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు . అధికారుల దృష్టకికి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వర్షాకాలం ఎ÷-లాన్ ను అధికారులు మంత్రికి తెలియజేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారుల సమాధానం సంతృప్తిగా లేదని అసహనం వ్యక్తం చేశారు.వాటర్ లాగింగ్ పాయింట్స్ కంటే ఎక్కువ చోట్ల ఎందుకు నీళ్ళు ఆగుతున్నాయని ప్రశ్నించారు. శానిటేషన్ అధ్వన్నంగా ఉందన్న మంత్రి.. ఎందుకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని నిలదీశారు. చెత్త కుండి పాయింట్స్ దగ్గర వీధి కుక్కల బెడద ఎందుకు పెరుగుతుంది ప్రశ్నించారు. నగరంలో శానిటేషన్ విషయంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ బస్సులో భట్టి ప్రయాణం

## ప్రయాణికులతో సమస్యలపై చర్చ

ఖమ్మం,

:ఖమ్మంలో పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క బుధవారం ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించారు. ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారాయన. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణికులతో ఆయన మమేకం అవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు రవాణా సౌకర్యం గురించి మహిళలతో నేరుగా మాట్లాడారు. బస్సులో జగన్నాధపురం గ్రామం వద్ద భట్టి విక్రమార్క దిగిపోయారు. గ్రామాలకు బస్సు రవాణా సౌకర్యం, మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు భట్టి ఈ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. భట్టి విక్రమార్కతో పాటుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

## విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# గ్రూపులంటూ తిరిగితే తోకలు కత్తిరిస్తాం

## పని లో పోటీ పాడుదాం కూర్చునే సీటులో కాదు

## దేవాదులతో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందిస్తా

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మడికొండ,

మడికొండ సత్య సాయి కన్వెన్షన్ హాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉండాలన్నారు. ఇప్పుడు నా బాధ్యత పెరిగిందని, నియోజకవర్గంలో గ్రూపులు లేవన్నారు. ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. పని లో పోటీ పాడుదాం%‌% కూర్చునే సీటులో కాదని, దేవాదుల ప్రాజెక్టు తో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించె బాధ్యత నాది అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా, వైద్యంలో చాలా వెనక బడి ఉన్నాం. విద్యా, వైద్యంలో అన్ని రకాల అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుట్టాలి. నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉంది. నా ఎజెండా అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడం. నియోజకవర్గ ప్రజలు నన్ను అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం.. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నాకు భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి నా కోసం కష్ట పడ్డారని, నా గెలువుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటు మీ అందరి కష్టసుఖలలో పాలు పంచుకుంటానని ఆమె అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయని, ఎంపీ ఎన్నికలతో అయిపోలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని ఆమె అన్నారు. నా తండ్రి కడియం శ్రీహరి పేరు నిలబెట్టే విధంగా పని చేస్తానన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. 'డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పది. కడియం శ్రీహరి గొప్ప పరిపాలన అనుభవం ఉన్నది, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి కడియం శ్రీహరి. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలి. కాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సమూచిత స్థానం దక్కుతుంది. కార్యకర్తలు ఓపికగా ఉండాలి. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందాలి. దానికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉంది. తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలి. రాబోయే రోజులల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గలను సమ దృష్టితో చూడాలి. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలి. ఎల్లపుడు నీకు మా అందరి ఆశీస్సులు ఉంటాయి.' అని ఆమె అన్నారు.

# సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు

## కాళేశ్వరంపై విచారణ పక్రియ కొనసాగుతోంది

## నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తి వివరాలివ్వండి

## ఏజెన్సీలను అదేశించిన జస్టిస్ చంద్ర ఘోష్

హైదరాబాద్,

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ పక్రియకొనసాగు తోంది. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించిన కమిటీ.. ఇప్పుడు విచారణనువేగవంతం చేసింది. ఈనేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ మాట్లాడుతూ.. ఈరోజు ఏజెన్సీలతో సమావేశం అయ్యాము. వాళ్లను అఫిడవిట్ ఫైల్ చేయమని చెప్పానని, గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకోవాలని అఫిడవిట్ ఫైల్ చేయమన్నాని ఆయన తెలిపారు. టైం బౌండ్ గురించి ఏజెన్సీలుఅందరూ చెప్తున్నారు. ప్రభుత్వం విధించిన సమయంలో ప్రాజెక్టు అందించామని అన్నారని, ఎజెన్సీలను నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తిగా ఇవ్వాలని అదేశించానన్నారు జస్టిస్ చంద్ర ఘోష్.ఏది చెప్పినా, ఎవరూ కమిషన్ కు చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలని, ఈ నెలాఖరు లోపు అఫిడవిట్‌రూపంలో సమాధానం ఇవ్వాలని అదేశించామని ఆయన తెలిపారు. ఎవరి ఆదేశాల మేరకునులు జరిగాయి అనేది రికార్డు రూపంలో సమాధానం వచ్చాక వాళ్లను కూడా పిలుస్తామని, సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు చేయమని చెప్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన వాళ్ళతో అఫిడవిట్ వచ్చాక ఇతర వ్యక్తులను కూడా పిలుస్తానని, కొంతమంది అధికారులు స్టేట్ లో లేరు.వాళ్లను కూడా విచారణ చేస్తామన్నారు చంద్ర ఘోష్. విజిలెన్స్, కాగ్ రిపోర్టులు అందాయి.వాళ్లను కూడా విచారణ చేస్తామని, తప్పుడు అఫిడవిట్ ఫిల్ చేస్తే మాకు తెలిసిపోతుందన్నారు.

# బాబుకు పట్టాభిషేకం

## ఏపిలో చంద్రోదయం

## కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

## సిఎంగా చంద్రబాబు ప్రమాణం

## పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం

## ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## హాజరైన ప్రధాని మోదీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు

## కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు



విజయవాడ,

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు









నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం
ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు.







# ఆర్టీసీ ప్రయాణికులపై భారం

## టోల్ గేట్ ఛార్జీలకు అనుగుణంగా ఛార్జీల పెంపు

హైదరాబాద్,

:తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు చార్జీలు మరోసారి పెరిగాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో జాతీయ రహదారులపై ఉన్న అన్ని టోల్‌గేట్ల వద్ద ఈ ఫీజులు స్వల్పంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ టికెట్ చార్జీలు టోల్ గేట్ ఛార్జీలు పెరిగాయి. టోల్ ప్లాజాలు ఉన్న రూట్లలో తిరిగే ఆర్టీసీ బస్సుల్లో రూ.3 పెంచారు. టోల్ గేట్లతో రోడ్లపై తిరిగే ఆర్టీసీ బస్సులు కూడా టోల్ రుసుము చెల్లించాలి. కేంద్రం నిర్ణయంతో టోల్ గేట్ చార్జీలు పెరగడంతో ఆర్టీసీ ప్రయాణికులపై భారం మోపింది. టికెట్ చార్జీల్లో చేర్చిన టోల్ ఫీజును రూ.3 పెంచింది. ఎక్స్ ప్రెస్ బస్సుల్లో రూ.10 నుంచి రూ.13, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర బస్సుల్లో రూ.13 నుంచి రూ.16, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17. నాన్-ఎసి స్లీపర్, హైబ్రిడ్ స్లీపర్ బస్సులలో 15 నుంచి రూ.18కి, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.20 నుంచి రూ.23కి.పెరిగాయి. చార్జీలు ఇటీవల అమల్లోకి వచ్చాయి.ఒక్కో టోల్ గేట్‌కు రూ.3 పెంచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.దేశవ్యాప్తంగా టోల్ చార్జీలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిత్యం 30 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని.. ఇందులో నగరంలో 12 లక్షల మంది, పల్లె వెలుగు బస్సుల్లో 12 లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఛార్జీల పెంపు భారం తమకు వర్తించదని, మిగిలిన 6 లక్షల మందికి మాత్రమే అదనపు భారం పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి. చార్జీలు పెంచినా టోల్ గేట్ల వద్ద టోల్ చెల్లించడంతో ఆర్టీసీకి అదనపు ఆదాయం వస్తుందని తెలుస్తోంది. టోల్ ఛార్జీల పెంపు నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ అధికారులు కూడా బస్సు చార్జీలను పెంచడంతో పాటు వేళల్లో మార్పులు చేశారు. అయితే చార్జీల పెంపుపై ఆర్టీసీ ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. ఛార్జీల పెంపుపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. వారిపై ఎలాంటి భారం పడే అవకాశం లేదు.

# రైతుబంధు నిధులు ఇస్తారా ఇవ్వరా

## పథకం ఉంటుందా..ఉండదా చెప్పాలి

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్,

ఈ వానాకాలం నుండి రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.7500 పథకం అమలు చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుకు 'భరోసా' ఉన్నట్లా లేనట్లా అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ప్రచారం మీద ఉన్న సోయి విధి, విధానాల రూపకల్పన మీద ఉండదా అని ప్రశ్నించారు. ఏడు నెలల నుండి ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదా? ఏ పథకం గురించి అడిగినా ముఖ్యమంత్రి, మంత్రులు.. దెయ్యానికి భయపడి వెనకటికి గోడల మీద 'ఓ స్త్రీ రేపురా' అని రాసి ఉండే కథను వినిపిస్తున్నారు. డిసెంబరు 9న రూ.15 వేల రైతు భరోసా అన్న ముఖ్యమంత్రి హామీలు నీటి మీది రాతలే అని తేలిపోయింది అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు రైతుభరోసాకు విధి, విధానాలు, ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలి అని మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఎందుకు రైతుభరోసాను పరిమితం చేస్తామని, సమీక్ష చేస్తామని చెప్పలేదు..? అని అడిగారు. రైతుభరోసాకు దిక్కు లేదు. కౌలు రైతుల ఊసేలేదు. రైతు కూలీల గురించి పట్టించుకున్న నాథుడు లేడు. వరికి రూ.500 బోనస్ వట్టి బోగస్ అని తేలిపోయింది. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే రైతుభరోసాను 5 ఎకరాలకో, 10 ఎకరాలకో పరిమితం చేస్తామని విధాన ప్రకటన చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేవలం కాలయాపన కోసమే శాసనసభ సమావేశాలు అంటూ ఊదరగొడుతున్నది. ప్రభుత్వానికి ఇచ్చే చిత్తశుద్ధి ఉంటే వెంటనే క్యాబినెట్ భేటీ ఏర్పాటు చేసి రైతుభరోసాపై తీర్మానం చేయాలి. రైతుభీమా ఉంచుతారా..? ఎత్తేస్తారా..? తేల్చిచెప్పాలి. రైతు కూలీలకు రూ.12000, కౌలు రైతులకు రూ.15000 ఇవ్వడంపై స్పష్టతనివ్వాలి. అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర రైతాంగాన్ని నిలువునా ముంచుతున్నది. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ముస్లిం మైనారిటీ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా షేక్ ఉమర్



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

ముస్లిం మైనారిటీ నూతన కమిటీ ఏకగ్రీవంగా బుధవారం డిండి మండల కేంద్రంలో మైనార్టీ షాదీఖానా లో గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్, అధ్యక్షులుగా షేక్ ఉమర్, ఉపాధ్యక్షులుగా షేక్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఖయ్యూమ్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నజీర్,కోశాధికారిగా షేక్ ఇస్మాయిల్, ముఖ్య సలహాదారులుగా మహమ్మద్ హఫీజ్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ మైనోద్దీన్, షేక్ అన్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ పీర్ మహమ్మద్, మహమ్మద్ అబ్దుల్ కలీం, సలీం, అయ్యుబ్,బాసిద్, గౌస్,అబ్దుల్లా, షౌకత్, అప్సర్, అఫ్రోజ్, అలీమ్, జహీర్, హుస్సేని, బాబా, జాకీర్, సమీర్, ఫసీన్, సోహెల్, మెహరాజ్, సిరాజ్, నసీర్, అన్వర్, మోసిన్, ఆసిఫ్, సద్దామ్, షరీఫ్, ముజ్జు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేసిన మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ పదిరిలో ఉన్నటువంటి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చిన్న కొండూరు రోడ్డు జిల్లా పరిషత్ హై స్కూల్, లింగోజిగూడెంలోని పాఠశాలను సందర్శించారు. పండుగ వాతావరణం లో పాఠశాలలో పునప్రారంభం చేసుకోవడం జరిగినది ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుంది. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్ శ్రీమతి ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు,శ్రీధర్ బాబు, బొడిగె బాలకృష్ణ పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల బడిబాటకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడెం మహిపాల్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 12

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాబోధన కొనసాగుతోందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విద్యాసంస్థల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## పాశమైలారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గా దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



### దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 12

పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ సంబరాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

# బీసీలు ఐక్యతతోనే అన్ని రంగాల్లో రాణింపు

జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి వెల్లడి.

**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ :**

బీసీలు సంఘటితతంతోనే అన్ని రంగాల్లో రాణించగలరని జగిత్యాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు.రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బీసీ కులాల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి పాల్గొని మాట్లాడుతూ బిసిలు రాజ్యాధికారం దిశగా పయనించాలంటే ఐకమత్యంతో ఉండాలని, అలాగే అన్ని రంగాల్లో రాణించాలంటే బీసీలు అక్షరాస్యతలో ముందుండాలని వారు పేర్కొన్నారు.బీసీలు అగ్రవర్ణాలకు పట్టం కట్టడం కాదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని వారు పేర్కొన్నారు.మండలంలోని మొదటిసారిగా బీసీల ఐక్య ఉద్యమాన్ని ప్రారంభించిన ఇటిక్యాల బీసీ సమైక్యత ఉద్యమాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు.బీసీలు ఆర్థికంగా,సామాజికంగా ఎదిగినప్పుడే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని, అందరూ ఐకమత్యంతో ఉండి అనుకున్న లక్ష్యాలను సాధించాలని వారు అన్నారు. అనంతరం బిసి సంఘం నాయకులు,యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో రాణించక పోవడానికి కారణాలు అనైక్యత,అభద్రత భావం, అక్షరాస్యత లేకపోవడం కారణాలని,వీటిని విడనాడినప్పుడే బీసీలు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని ఆయన అన్నారు.బీసీలు అన్ని రంగాల్లో రాణించడానికి తమ పిల్లలను అక్షరాశుల తీర్చిదిద్దాలని చట్టపరంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అనంతరం బీసీలంతా ఐక్యమత్యంతో ఉండి అనుకున్న లక్ష్యాలను సాధించే దిశ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ బునారు.కార్యక్రమానికి ముందు 22 కులాలకు చెందిన బిసి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఇటిక్యాల్ మాజీ సర్పంచ్ లావణ్య వేణు,బీసీ ఐక్యత సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, ఉపాధ్యక్షులు భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్, సింగని



నవీన్,ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి అంజయ్య,

శ్రీనివాస్,చంద్రశేఖర్ యాదవ్,సత్యం గౌడ్,వి.ఎస్.ఎస్.చైర్మన్ నేతుల రాజేందర్ యాదవ్,బీసీ ఐక్యత సంఘం సీనియర్ నాయకులు నారాయణ గౌడ్,సాయ గౌడ్, రాజేందర్ గౌడ్,కోల శ్రీనివాస్, ఎన్నారై ఉట్నూరి రవి,కడార్ల చంద్రశేఖర్,రాయికల్ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవేని వేణుకార్యవర్గ సభ్యులు మల్యాల చంద్రయ్య,హనుమాన్లు,రాపర్తి హనుమాన్లు,వెంకటి,గౌరవ సలహాదారులు,మహిళలు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండజిల్లా//

ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న హమాలీలను ఉద్యోగులుగా గుర్తించాలిలి

హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హోల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములులి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

బుధవారం నల్లగొండ పట్టణంలోని టీజి బీసీఎల్, ఎఫ్సిఐ, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా, పెన్షన్ తదితర సౌకర్యాలతో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదాముల దగ్గర మంచినీళ్ళు, భోజనశాల, సైకిల్ స్టాండు, విశ్రాంతి గదులు నిర్మించాలని, ప్రభుత్వ సంస్థల లో ఎగుమతి దిగుమతి పనులు చేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నేటికీ బజార్లో కూరగాయల మార్కెట్లు 100 కేజీల పైగా బస్తాలు వస్తున్నాయని ఐఎల్ఓ తీర్మానం ప్రకారం 40 కేజీల బస్తాలను అన్ని ప్రాంతాల్లో కచ్చితంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన హమాలీలకు కనీస పెన్షన్



6000 నిర్ణయించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ హోల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టిజి బిసిఎల్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సల్లా యాదయ్య కార్యదర్శి లొడంగి ఉపేందర్, ఎఫ్సిఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్,ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, యాదగిరి రెడ్డి, వంగూరు అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమాన్ని కట్టుబడి ఉన్నాం :ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

జూన్ 12 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

**దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన కొండభీమనపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,అర్హులైన 57 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ అనంతరం డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీకి సందర్శించి, వచ్చే నెల 12 వరకు మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.పేదల సొంత ఇంటి కళను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.**

**ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, ఆర్డీవో శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.**



# కిడ్జి పాఠశాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

ప్రజా గొంతుక జూన్ 12 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఘన స్వాగతం పలికిన కిడ్జి పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సందర్బంగా నేడు దేవరకొండ పట్టణంలోని భాగ్య లక్ష్మి నగర్ లో నూతనంగా నిర్మించిన కిడ్జీ పాఠశాలను ప్రారంభించి,పాఠశాల యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ .అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా సిపిఐ ప్రధాన కార్యదర్శి పల్లా నర్సింహా రెడ్డి,ఎంపీపీ జాని యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్, జెడ్ పి టి సి బుజ్జి లచ్చీరాం నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ రాములు, కౌన్సిలర్ ఇలియజ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందుకున్న బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి

ప్రజా గొంతుక జూన్ 12 డివిజన్ ప్రతినిధి సిరందాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండదేవరకొండ పట్టణానికి చెందిన గాంధీ బజార్ వాసి అయినా చోల్లేటి భాస్కరాచారి జూన్ 10 వ తేదీన మహారాష్ట్రలోని పూణే నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా వెస్టన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీద బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి

మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత 45 సంవత్సరాలుగా సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు. అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైనారు అని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అంటేనే వలిగొండ గుర్తొస్తుంది

వలిగొండ జూన్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సకల జనులు ఒకటై వలిగొండ మండలంలో రాష్ట్ర ఉద్యమ పోరాటం అంటే ఆనాటి ఉమ్మడి. నల్లగొండ జిల్లాలో వలిగొండ పేరు చెప్పితే అప్పటి సమైక్య పాలకులకు ఆనాటి సమైక్య పాలకులు ఆదేశించిన పోలీసులకు సవ్వాలుగా. నిలిచి గెలిచినా వలిగొండ మండలం ఉద్యమకారులకు పెట్టిన పేరు. ఒక్కొక్క ఉద్యమకారుడిది ఒక్కొక్క చరిత్ర ఆ చరిత్ర త్యాగాలతో కూడుకున్నది అందుకే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది నేల కొరిగారు అనేకమంది ఉద్యమకారులు జైలు గోడలను చెరసాలలను ముద్దాడినారు జైలులో సైరన్ మోగించినారు. ఒక్కొక్క వీరుడి ఒక ఉద్యమకారుడు చరిత్ర చెప్పుకుంటూ పోతే కన్నీళ్లు తప్ప వేరే కనిపించదు అందుకే వలిగొండ గడ్డ ఉద్యమాల పురిటిగడ్డ ఇక్కడి నుండి జిట్ట. బాలకృష్ణారెడ్డి రాష్ట్రానికి నాయకత్వం వహించారు ఇక్కడే ఈ మండలంలో పుట్టిన బద్దం. భాస్కర్ రెడ్డి లాంటివారు. వారి పోరాట వలిగొండ రికార్డులో మారు మోగింది. మరొకసారి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్రం కోసం ప్రాణాలు ఇచ్చిన వీరులకు తెలంగాణ ఉద్యమ వందనాలతో మీ వలిగొండ ఉద్యమకారుల ఫోరం




## వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి..

ఎండి.జహంగీర్సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్

వలిగొండ జూన్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీ లతో జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలో అందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని వెంటనే వలిగొండలో స్థానిక సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు

బుధవారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం కోసం డిమాండ్ చేస్తూ అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని గత ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించలేదన్నారు ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల



రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడారు

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,కందడి సత్తిరెడ్డి,మొగిలిపాక గోపాల్, వాకిటి వెంకట్ రెడ్డి,కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య, కవిడే సురేష్,దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య,చీర్క మల్లారెడ్డి,దయ్యాల సత్యరాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడిలో చేరితే ప్రత్యేక బహుమతులు

ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్

ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు ప్రత్యేక బహుమతులను తన సొంత ఖర్చులతో

అందజేస్తానని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు ప్రభుత్వ నుండి వచ్చిన ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులను అందజేశారు. పాఠశాల టీచర్లు, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలకు స్వాగతం పలుకుతూ వారిని పాఠశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ... ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆటపాటలతో కూడిన కృత్యాధార బోధనను అందిస్తున్నామన్నారు. సకల సౌకర్యాలతో పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసినట్లు ఆయన తెలిపారు. 2024 – 2025 విద్యా సంవత్సరంలో ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు ఉచితంగా తన సొంత ఖర్చులతో రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, చాక్పీస్లు, బడి సంచులు ఇంకా ప్రత్యేకమైన బహుమతులు అందజేస్తానని ఈర్ల సమ్మయ్య తెలిపారు. చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతాలు రామప్ప, వేయి స్తంభాల గుడి, లక్నవరం చెరువు సందర్శన చేయిస్తానని, పాఠశాలలో నవోదయ, స్పోకెన్ ఇంగ్లీష్, కాలిగ్రఫీ (హ్యాండ్ రైటింగ్ నేర్పడం) లో ప్రత్యేక శిక్షణనిస్తామన్నారు.



పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, తల్లిదండ్రులు త్వరపడి తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, పిల్లలు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల అవగాహన సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన గ్రామీణ వైద్యులకు అవగాహన సధస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్యనారాయణపురం,చర్ల, కొయ్యూరు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దివ్య నయన, డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గ్రామీణ వైద్యులు అందరికి, వర్షాలకు వచ్చే వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. పెద్దలు,చిన్న పిల్లలకు ఎక్కువ డోసు యాంటిబాయాటిక్ ఇంజక్షన్ లు వెయ్యవద్దు అని,అలాగే ఎలీసా టెస్ట్ చేయకుండా కేవలం రాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ నిర్ధారణ కాదని లక్షణాలు గమనించాలని రాపిడ్ టెస్ట్ లో గీతలు రాగానే మీకు డెంగ్యూ వచ్చిందని చెప్పి భయభ్రాంతులకు గురి చెయ్యొద్దు అని, ఒక్కరోజు జ్వరానికే రక్త పరీక్షలు చేయించకుండా వ్యాధి లక్షణాలు గుర్తించాలని,జ్వరం తో వచ్చిన పెషేంట్స్ కి రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, ప్రతి ఒక్క పేషంట్ కి జ్వరం,బి పి,పల్స్ చూడకుండా ప్రాథమిక వైద్యం అందించవద్దని,రోజుల కొద్దీ వైద్యం అందించకుండా వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేయాలని తెలియజేశారు. ఎక్కువగా సెలైన్ బాటిల్స్ ఎక్కించడం వలన పేషంట్ కి ఆరోగ్యం దెబ్బతింటుందని అత్యవసర పరిస్థితిలో ఒక్క సెలైన్ ఎక్కించి వేంటనే ప్రభుత్వ వైద్య శాలకు తీసుకొని రావాలని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రయివేట్ వైద్యులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశానికి సత్యనారాయణ, డిపిఎమ్ఓ. వేణుగోపాల్ హెచ్ ఈ ఓ. మండలంలోని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మరియు సంక్షేమ సంఘం గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో కేంద్ర మంత్రులకు, తెలంగాణ ఎంపీలకు ఘన సన్మానం ఎడ్ల రమేష్



ప్రజా గొంతులో ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 12

నూతనంగా నియమితులైన కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి కిషన్ రెడ్డి మరియు శ్రీ బండి సంజయ్ ఢిల్లీలో సన్మానం చేయడం జరిగింది, మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవ నేని రఘునందన్ రావు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ ఢిల్లీలో ఘన సన్మానం చేసిన మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు అమీన్పూర్ కౌన్సిలర్ శ్రీ ఎడ్ల రమేష్

## ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ



పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక జూన్ 12 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, జెడ్ పి టి సి అరుణ సురేష్ గౌడ్, ఆర్డీవో శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు దన్యవాదాలు. బిజెపి పట్టణ అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలలో భారత ప్రధాని నరేంద్ర మోదీ మీద ఉన్న అభిమానంతో మోదీ చేపట్టిన పథకాలు చేసిన అభివృద్ధి ఐదు వందల సంవత్సరాలుగా పరిష్కారం కానీ అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి శ్రీ బాలరాముని దర్శనం కలిగించిన నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, బిజెపి పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కమాలం పువ్వు గుర్తుకు స్వచ్ఛందంగా ఓటు వేసి తెరాస, కాంగ్రెస్ కంటే ఎక్కువ ఓట్లు మెజారిటీ ఇచ్చిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు, మోదీ అభిమానులకు, ప్రత్యేకంగా యువతకు అహర్నిశలు బిజెపి పార్టీకి కృషి చేసిన కార్యకర్తలకు, బూత్ అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇంఛార్జిలకు, ప్రతి ఒక్కరికీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు దన్యవాదాలు తెలియచేశారు . ఈ సందర్భముగా నరేంద్ర మోదీ దేశంలో అధిక మెజారిటీ సాధించి మూడవ సారి భారత ప్రధానిగా అవుతున్న సందర్భముగా భారత దేశాన్ని ప్రపంచములో అభివృద్ధి చెందిన దేశాల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటారని ఆశిస్తు పార్లమెంట్ ఎన్నికలలో విజయం సాధించిన అందరికీ శుభాకాంక్షలు తెలిపిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు .

## లక్కారం ఆదర్శ పాఠశాలలో అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



/చౌటుప్పల్ లక్కారం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కే దీపాజోషి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం ఆదర్శ పాఠశాల,కళాశాలలో తాత్కాలిక పద్ధతిన అవర్లీ బేసిడ్ అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే దీపాజోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024– 25 సంవత్సరానికి గాను పాఠశాల,కళాశాల స్థాయిలో పిజిటి తెలుగు 1, పిజిటి కెమిస్ట్రీ 1, పిజిటి గణితం1, టీజీటీ హిందీ 2, ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పిజిటి కెమిస్ట్రీ బోధన చేయవారు 9,10 తరగతులకు ఫిజికల్ సైన్స్ తో పాటు ఇంటర్మీడియట్ కెమిస్ట్రీ కూడా బోధించాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పైన తెలుపబడిన ఆయా సబ్జెక్టుల్లో ఉపాధ్యాయ శిక్షణతో పాటు అర్హత కలిగి అనుభవం ఉన్న అభ్యర్థులు ఈనెల 15 లోపు దరఖాస్తులను పాఠశాలలోని సంబంధిత అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయుల నియామకం డెమో ద్వారా ఎంపిక చేయబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఉద్యమకారులను గుర్తించడానికి ఆలస్యం ఎందుకో




**జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి**
**భువనగిరి జూన్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ. ఉద్యమకారులను గుర్తించడానికి ఆలస్యం ఎందుకు జరుగుతుందో చెప్పాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రజా పాలనలో ఉద్యమకారులకు ఆప్షన్ ఇచ్చి అందులో నమోదు చేసుకోవలని. చెప్పడంతో ఉద్యమకారులు నమోదు చేసుకోవడం జరిగింది దాని ప్రకారం ఉద్యమకారులను గుర్తించడానికి ఆలస్యం ఎందుకు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఇప్పటికీ అనేక మంది ఉద్యమకారులు నష్టపోయి చనిపోయారని మరికొంతమంది ఉద్యమకారులు నష్టపోక ముందే గుర్తించి ఝూర?ండ్ తరహాలో ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు..

## అందిన కాడికి దోచుకుంటున్న ఇసుక మాఫియా



**ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:**

వీణవంక మండలంలోని కోర్కల్, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండపాక గ్రామాల మానేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. మండలం నుంచిహుజురాబాద్,హనుమకొండ, వరంగల్, వంటి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. మల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఇసుక రీచ్ లో ఉన్న అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక తరలింపులో ట్రాక్టర్ యజమానులు పోటీపడుతూ ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని వాగులపై నిగా పెట్టి అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## అందిన కాడికి దోచుకుంటున్న ఇసుక మాఫియా



**ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:**

వీణవంక మండలంలోని కోర్కల్, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండపాక గ్రామాల మానేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. మండలం నుంచిహుజురాబాద్,హనుమకొండ, వరంగల్, వంటి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. మల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఇసుక రీచ్ లో ఉన్న అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక తరలింపులో ట్రాక్టర్ యజమానులు పోటీపడుతూ ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని వాగులపై నిగా పెట్టి అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఉట్ల గంగమ్మ జాతరకు ఆహ్వానించిన స్థానిక నాయకులు



**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్12**

జిన్నారం మండలం ఉట్ల గ్రామంలో ఆదివారం 16 నాడు మత్స్య శాఖ ఆధ్వర్యంలో వర్షాలు బాగాపడాలని, చెరువు నిండాలని, పంటలు బాగా పండాలని నిర్వహించే గంగమ్మ జాతరకు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆహ్వానించడం జరిగిందిఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ ఉట్ల సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు సీనియర్ నాయకులు బోగురు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పూజారి బిక్షపతి వీరబోయిన సాయికుమార్ బోగరు మల్లేష్ పూజారి శ్రీనివాస్ బుషిగారి బిక్షపతి, బోగురు బాలేష్, కర్రె నాగరాజు, బుషిగారి శ్రీశైలం పూజారి చిన్న శ్రీనివాస్ , మండల నాయకులు నల్తూరు పర్వతాలు, పంబాల గణేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని సన్మానించిన ప్రణవ్ బాబు

**ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:**
**– కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపునిస్తుంది**
**– హుజురాబాద్ నియోజవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు**

జమ్మికుంట కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, కష్టానికి తగ్గ ప్రతిఫలం వస్తుందని చెప్పడానికి నిదర్శనం ఇటీవల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన సజ్జద్ మహమ్మద్ కాంగ్రెస్ కార్యకర్తలకు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చెప్పాడు. బుధవారం హుజురాబాద్ పార్టీ ఆఫీసులో ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన మహమ్మద్ సజ్జును స్వీట్ శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పిస్తామని కార్యకర్తలు చేస్తున్న కష్టాన్ని అధిష్టానం చూస్తుందని తెలిపాడు. గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న మహమ్మద్ సజ్జును అందరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రంజాన్ యాట్ల అశోక్, పింగిలి రమేష్ , దొడ్డే నవీన్, గోపాల్ రావు , శబొద్దీన్ , యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దౌలత్ , %చీూఖ×% కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫర్వేజ్ , యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు వంశీ




, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు కల్లపల్లి వినోద్ , అష్రఫ్ అలీ, రాజ్ కుమార్ , సోహెల్, సల్లు బాబా మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:**

విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది గొప్ప నాయకులతో పాటు మంచి వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు కూడా ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి లో హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల 93% ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. వచ్చే ఏడాది వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనంతో పాటు పుస్తకాలు యూనిఫార్మ్ కూడా అందిస్తుందన్నారు. ఆటలాడుకోవడానికి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని మైదానాన్ని కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని దాని విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని ఆటల్లో దేశం గర్వించే విధంగా రాణించాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కేతిరి వెంకట నర్సింహారెడ్డి, హుజరాబాద్ ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీఓ ,మున్సిపల్



చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముత్యం రాజు లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పథకాలను అమలుపరచాలి

**-మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్**
**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**

గత ప్రభుత్వం ఉన్నప్పుడు పేద బలహీన వర్గాల ప్రజలకు చెందిన అమ్మాయిలకు పెండ్లి చేసేందుకు కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒక లక్ష 116 రూపాయలు తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి న్యూట్రిషన్ కిట్లు ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ అయితే కెసిఆర్ కిట్లు పంపిణీ చేసేవారని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్ అన్నారు ఈ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మికి 1,00,000 రూపాయలు మరియు తులం బంగారం ఇస్తానని ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయలేదని మరియు న్యూట్రిషన్ కిట్లు కేసిఆర్ కిట్లు పంపిణీ చేయకపోవడం శోచనీయమని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ సంక్షేమ పథకాలు పేద బలహీన వర్గాలకు చెందేదాక పోరాటం చేస్తూ ప్రభుత్వానికి ఈ విధంగా



హెచ్చరిస్తున్నామని ఇకనైనా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి దృష్టి పెట్టాలని ప్రజా సంక్షేమ పథకాలైన న్యూట్రిషన్ కిట్లు కేసిఆర్ కిట్లు కళ్యాణ లక్ష్మి పథకాలను పంపిణీ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజలింగం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు దేవుని రవి శివ నీతి గంగారెడ్డి దుబ్బారెడ్డి ఆకుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందించిన నాంపల్లి సోమచారి

**అంత్యక్రియలకు 5000 రూపాయలు అందజేత...**
**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కేసిరెడ్డిపల్లి గ్రామంలో గూడెం యాకూబ్ అనారోగ్యంతో మృతి చెందగా ,వారికి ముగ్గురు ఆడబిడ్డలు ఉండడంతో వారిది నిరుపేద కుటుంబం కావడం వల్ల , మానవత దృక్పథంతో గ్రామం నుండి గాలి తిరుపతి సామాజిక సేవకుడైన నాంపల్లి సోమచారికి సమాచారం తెలియజేయడంతో వెంటనే 5000 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించారు. అడగగానే సహాయం అందించిన సోమచారికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహణ...

**- విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు డిప్యూటీ ఇంజనీర్స్, ఏడిఈ, ఏఈ సెక్షన్ కార్యాలయాల నందు ప్రతి సోమవారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అదేవిధంగా ఎస్సీ కార్యాలయం నందు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో తెలియ జేయాలని బొంకూరి సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన విద్య సంవత్సరం ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు





**ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు**

బుధవారం రోజున ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన

ఎంపీపీ స్రవంతి మోహన్ రావు ను, విద్యార్థులకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ,విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా స్కూల్ కు వచ్చి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు , దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైనసౌకర్యాలు కల్పించిందని, మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ ఇంత మంచి సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అనుభవం అర్హత గల ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు ఎలా ఉపయోగించుకుంటున్నారో అలాగే ప్రభుత్వ పాఠశాలను కూడా అలాగే ఉపయోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు 100% సకాలంలో పూర్తి చేసినందుకుగాను చైర్ పర్సన్లను ఏఈ, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్, ఉచిత దుస్తులుఅందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, పంచాయతీరాజ్ ఏఈ , స్పెషల్ ఆఫీసర్ , గ్రామ కార్యదర్శిలు , గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యామ్

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో, మరియు కోరేపల్లి సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యను గ్రామీణ ప్రాంతంలో బలోపేతం చేయడంలో అధిక నిధులు కేటాయిస్తుందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల కంట దీటుగా ఎక్కువ మార్కులు సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చర్య విద్యార్థులు అన్ని రంగాలలో ముందున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అన్ని రకాల అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు మాత్రమే బోధన చేస్తారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు జడ్పిటిసి సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రేపటి విద్యార్థులే దేశ ప్రగతికి పురోగమిగా నిచ్చే గొప్ప వ్యక్తులుగా మారతారని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులు కష్టపడి ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న వారి శ్రమను వృధా చేయద్దని వారు విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులది ఆయా గ్రామా పుర ప్రముఖులదని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టి ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేకూర్చే విధంగా ఆయా ఉపాధ్యాయులు చొర తీసుకోవాలని జడ్పిటిసి సూచన చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో అరకుర



సమస్యలను ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఈ సమస్యలను వెంటనే తీర్చవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వారు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా అటెండర్లు స్కావెంజర్లు లేకపోవడం మూలంగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణైన విద్యార్థులకు జడ్పిటిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కోరపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, కోరపల్లి ఎంపీటీసీ మమతా మోహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుల్లూరి సదానందం, బిజెపి గ్రామ అధ్యక్షులు పొన్నం తిరుపతి, ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు చంద్ర కిరణ్, బాలమణి, జ్యోతి ,ఉమా, శ్రీనివాస్, పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల లోనే ఉన్నతమైన విద్య లభిస్తుంది. డిఇఓ మాధవి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్బుధవారం

రోజున ప్రాథమికొన్నత పాఠశాల ఐతరాజు పల్లి లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈఓ మాధవి ని విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా స్కూల్ కు వచ్చి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైనసౌకర్యాలు కల్పించిందని ,మీ పిల్లలను ప్రైవేటుకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఎంపీడీవో దివ్య దర్శన్ రావు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ ఇంత మంచి సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అనుభవం అర్హత గల ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు ఎలా ఉపయోగించుకుంటున్నారో అలాగే ప్రభుత్వ పాఠశాలను కూడా అలాగే ఉపయోగించుకోవాలని సూచించారు అదేవిధంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు 100% సకాలంలో పూర్తి చేసినందుకుగాను చైర్ పర్సన్ స్వప్నను ఏఈ సతీష్,ఉపాధ్యాయులను సన్మానించారు.

విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్, ఉచిత దుస్తులుఅందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్ , డిపిఎం, ఏపిఎం, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, వైద్యాధికారి సంతోష్ ఏపీసి చైర్ పర్సన్ స్వప్న,





గ్రామ కార్యదర్శి కిరణ్, గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, సిఆర్పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన విద్య సంవత్సరం ప్రారంభ కార్యక్రమం లో

# పాల్గొన్న ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

బుధవారం రోజున ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ జెడ్ పి హెచ్ ఎస్

పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ స్రవంతి మోహన్ రావు ను, విద్యార్థులకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ,విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా స్కూల్ కు వచ్చి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు , దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైనసౌకర్యాలు కల్పించిందని, మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ ఇంత మంచి సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అనుభవం అర్హత గల ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు ఎలా ఉపయోగించుకుంటున్నారో అలాగే ప్రభుత్వ పాఠశాలను కూడా అలాగే ఉపయోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు 100% సకాలంలో పూర్తి చేసినందుకుగాను చైర్ పర్సన్లను ఏఈ, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా

విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్, ఉచిత దుస్తులుఅందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, పంచాయతీరాజ్ ఏఈ , స్పెషల్ ఆఫీసర్ , గ్రామ కార్యదర్శిలు , గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందజేసి

# పలువురికి ఆదర్శంగా నిలిచిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు

ప్రజా గొంతుక న్యూస్/ ఓదెల

తాను పనిచేసిన పాఠశాలకు విరాళం అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున భాష్యం రాఘవులు లక్ష రూపాయల విరాళం అందజేశారు. మడక గ్రామానికి చెందిన రాఘవులు సుదీర్ఘ కాలం పాటు ఈ పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ అయ్యారు. రాఘవులు భార్య అహల్య

ఇటీవలే పరమపదించగ, అహల్య పేరిట ఈ విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం రాఘవులు మాట్లాడుతూ. తాను పనిచేసిన పాఠశాల సహాయార్థం అందజేసిన ఈ విరాళం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలో క్రీడా సామర్థ్యాల పెంపు కొరకు ఉపయోగించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని, గ్రామస్తులందరూ సహకరించి పాఠశాల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. దాత భాష్యం రాఘవులును పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నోముల రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సిద్దయ్య, రమాదేవి, సుహాసిని, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా గొంతుక కవి శీర్షిక



బాలలను జాతి
సవితలను చేసే బడిబాట....
బడిబాట బతుకుపాట
బాలబాలికలు నడవాల్సిన బాట
మనసు మాటలు నేర్పే బాట
మాటలను పలికించడం పలకడం
రాయించడం రాయడం నేర్పే బాట
పసితనం మనస్సుకు మనసు
మాటలను నేర్పేబాట
పసితనం తెలివిని పొడిచే పొద్దులా
వెలిగించే బాట
పసిమనస్సుల మకిలిని కడిగి
మనసు పాటకు నడిపే బాట
అక్షర పద వాక్య వాచక సౌందర్యం
అందించేబాట
చదువులమ్మ కౌగిలిలో ఆడుకునే
బాట
బడిబాట నడవడం నేర్చితే
అక్షరపదవాక్య వాచక పూలదండ
నీమెడలోనే
అర్థభావ సంపద నీదేరా నీదేరా
ఆటపాట సాగిస్తూనే బడిబాటకు
నడవరా
బతుకు వెలుగు చదువునీకు
అందివచ్చురా
అమ్మభాష అందాలను అందుకునే
బాటరా
అదేరా అదేరా బడిబాటకు నడవరా
తెలుగు హింది ఆంగ్లాలను
పలుకుతూ ప్రేమించడం చదవడం
నేర్పుబాట
బడిబాటకు నడిస్తే బతుకు బాట
గెలుస్తవుజి
జీవితంలో మనిషిగా వెలుగుతవు
తెలుగుతనం నిలబెడుతది బడిబాట
చదువుతనం పండిస్తది బడిబాట
భవితకు వెలుగులందిస్తది బడిబాట
బాలలను జాతి సవితలను చేస్తది
బడిబాట
నీవు బడిబాటకు నడుస్తే
బతుకు బాట
మెతుకుపంట నీయింటనే
బాలలార బాలికలార బడిబాటకు
నడవండి బాగా చదువండి.

ఘంటసాల పెంటయ్య ఎంఏ, బి.ఎడ్, తెలుగు బోధకులు, ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, చౌడాపూర్ మండలం, వికారాబాద్ జిల్లా.
చరవాణి : 9704869335.

## అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మొక్క నాకించిన వన ప్రేమికుడు సమ్మయ్య

గుండ్రపల్లి గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బూర అవినాష్ గౌడ్ ,విద్యార్థి చేతుల మీదుగా రావి మొక్క నటించారు ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు పిల్లలు కార్మికులు కాదని విద్యార్థులు బడికి పోయి విద్యనభ్యసించి క్రీడారంగంలో కూడా ఆడుతూ పాడుతూ ప్రయోజకులు కావాలనీ ఆట ప్రాంగణంలో నాటిన మొక్క వృక్షంగా ఎదిగి గాలి నీడని అందించాలని చెట్లను నాటి పెంచాలి కానీ చెట్లను నరికి మనుషుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

## జడ్పిటిసి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాల పంపిణీ




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని అచ్యుతాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు జడ్పిటిసి తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీ చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.జె. ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మన్ ముత్యాలక్క, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:



బడిబాట కార్యక్రమంలోభాగంగా బుధవారం మండలంలోని నవాబుపేట హైస్కూల్లో స్థానిక ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్ పాల్గొని విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ అందజేయడం జరిగింది.అనంతరం ఎంపీటీసీ సిద్దు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అదేవిధంగా అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, కావున విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిద్ది లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సహకార రంగాన్ని సమిష్టి కృషితో ముందుకు తీసుకు పోదాం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రాష్ట్రంలో సహకార రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపు దామంటూ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ గా ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార సంఘాబ్యాంక్ ,చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు

ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ ,సెక్రెటరీ మోడెం సురేష్ , ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏరుకల శ్రీనివాస్, మానుకొట జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి , ములుగు జిల్లా అధ్యక్షులు ఆర్ వి వి , సత్యనారాయన, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు అలుగూనురు వెంకటయ్య, జనరల్ సెక్రటరీ చింతకాయల సురేష్ ,కోశాధికారి రాచమళ్ళ రమణాచారి, సభ్యులు మురళి, సుభాష్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన దిలీప్ కుమార్ గుండె..



**ఘనాపూర్ గ్రామానికి చెందిన జి దిలీప్ కుమార్ గుండె వ్యాధితొ మృతి దిలీప్ కుమార్ కుటుంబానికి 60,000 ఆర్థిక సాయం అందించిన ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి వారి మిత్రులు**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన జి.దిలీప్ కుమార్ (వయసు 4 సం:రాలు)గత కొన్ని రోజుల నుండి గుండె వ్యాధితో అనారోగ్యానికి గురై హైదరాబాద్ మెడికూరు నిలఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతూ గెలవలేక రాత్రి తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి, అభినవ్,తీగల సాయి కిరణ్,బొమ్మలకుంట శ్రీకాంత్, సామ,స్నేహితులు కలిసి బాధిత కుటుంబానికి 60,000 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జి.దిలీప్ కుమార్ గుండె వ్యాధి రావడం మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. అదేవిధంగా వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎన్ఆర్ఐ మిత్రులకు ఘనపూర్ గ్రామం తరపున కుటుంబం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీపిరి రాములు, ల్యగల రాజశేఖర్,జి.రాముల,సెట్ మాసయ్య,సత్తయ్య, జి.కృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ను కలిసిన మన్నె రాజు.



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బుధవారం మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్, 130-సుభాష్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు మన్నె రాజు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మన్నె రాజును శాలువాతో సత్కరించి ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలన్నారు.

## జూన్ 13న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన...

– జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జూన్ 13న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ సీనియార్టి లిస్టులో పేరు ఉన్నవారు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు తమ సర్వీస్ బుక్ తో జూన్ 13న ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించు ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానికి హాజరు కావాలని డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### చదువుతోనే వికాసం!!

# ప్రభుత్వ పాఠశాలలు గ్రామాలకు పట్టుకొమ్మలు!





**కేశంపేట జడ్పీటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.**

ప్రజా గొంతుక /షాద్ నగర్

కేశంపేట:మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మరియు పాపిరెడ్డి గూడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్కూల్ యూనిఫార్మ్ మరియు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. స్థానిక ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఇందులో భాగంగా నాణ్యమైన విద్యను మంచి సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల మెరుగుపరుస్తూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో, ఇన్చార్జ్ ఎంపిడిఓ, మండల ఎంన్వో, ఏపీఎం, ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల హెచ్ఎమ్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి రోజూ పాఠశాలల్లో విద్యార్థులకు

# స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు...

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :





ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యా యులకు తెలిపారు

బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించారు

పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు

పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. పాఠశాల కిచెన్ షెడ్ ను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పాఠశాలకు వచ్చే బియ్యం నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని, నాణ్యమైన బియ్యం రాని పక్షంలో వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్లలో టైల్స్ వేయాలని, వాటిని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రి పూట పాఠశాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దీనికి గ్రామ పెద్దల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు

అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు. సమ్మర్ హాలిడేస్ ఎలా గడిపారంటూ విద్యార్థులను ప్రశ్నించారు. మన జీవిత స్థాయిని, జీవన విధానాన్ని విద్య మాత్రమే మార్చగలుగు తుందని, మన పూర్వపు తరాల వారికి రాని అవకాశం మనందరికీ వచ్చిందని, మనకు అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ రోజూ చదువుకోవాలని కలెక్టర్ సూచించారు

విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరుకావాలని, చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినవద్దని, ప్లాస్టిక్ వస్తువులలో ఇచ్చే ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు

పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, జీవితంలో మొట్ట మొదటి పబ్లిక్ పరీక్షలు పదవ తరగతిలో ఎదుర్కొంటామని, మంచి మార్కులతో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని, టీచర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని, మన స్నేహితులు పాఠశాలకు రెగ్యులర్ గా రాని పక్షంలో వారి వెంటపడి రెగ్యులర్ గా వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు

పాఠశాలల్లో ఇకనుంచి ప్రతి రోజు స్పోర్ట్స్, లైబ్రరీ పీరియడ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలు ఆడటానికి కేటాయించాలని, లైబ్రరీ పీరియడ్ సమయంలో మంచి పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేటు లేదని, పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయని, గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థి కోరగా, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గేటు ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకొని దానికి అవసరమైన 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు అందించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వి.హనుమంతు, పి.ఈ.టి సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ జె.శ్రీవాణి, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, ఎంపిఓ సుదర్శన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిన అభ్యర్థులకు సీట్ల కేటాయింపు...

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

ప్రజా గొంతుక పెద్దపల్లి :



జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తి చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.

బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, 2024–25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ %౨% నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 139 మంది దరఖాస్తు చేసుకోగా (70) సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 118 మంది దరఖాస్తు చేసుకోగా (73) సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని, మొత్తం 143 సీట్లు ఎంపిక చేయగా 10 శాతం అదనంగా 14 సీట్లు రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన పారదర్శకంగా సీట్ల కేటాయింపు చేసినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, గురుకుల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ జె.జె. థెరిస్సా, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి...

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలోని వివిధ వాణిజ్య వ్యాపార రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఇటుక బట్టీలు, హెూటల్స్, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలను పనిలో చేర్చుకోవడానికి వీలులేదని, బాలకార్మిక నిరోధ చట్టాన్ని వాణిజ్య వ్యాపార ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.

మన జిల్లాలో ఉన్న అన్ని ఇటుక బట్టిలను తనిఖీ చేసి వలస కార్మికుల పిల్లలకు సంబంధించి ఏజ్ గ్రూప్ వారీగా ఆడిట్ నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలస కార్మికుల పిల్లలను వెంటనే సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వలస కార్మికుల పిల్లల పూర్తి బాధ్యత సదరు యాజమాన్యాలు తీసుకోవాలని, మన రాష్ట్రంలో ఉన్నంతవరకు వారికి పౌష్టికాహారం అందించడం, మంచి విద్య అందించడం మన బాధ్యతని, దీనిని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పని ప్రదేశంలో వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, కార్మిక చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, వేధింపులు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సిఐ కృష్ణ మాట్లాడుతూ, వ్యాపార వాణిజ్య యజమానులు తమ దగ్గర పని చేసే కార్మికులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. వలస కార్మికులు తీసుకుంటున్న ఆహారంపై శ్రద్ధవహించాలని, రాబోయే సీజన్లో పౌష్టికాహారం లేక వీరోచనాలు, వాంతులతో వలస కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మన దగ్గర పనిచేసే కార్మికుల యోగక్షేమాలు మన బాధ్యతగా పరిగణించాలని, కార్మికుల చట్టం ప్రకారం వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించాలని, పని ప్రదేశంలో







కనీస వసతులు ఉండాలని, వారికి ప్రత్యేకంగా టాయిలెట్స్ ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే చికిత్స చేసేందుకు పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

కార్మికుల రవాణా సమయంలో సైతం నిబంధనలు పాటించాలని, పని ప్రదేశాలలో మైనర్లను ఎట్టి పరిస్థితుల్లో విధులలో చేర్చుకోవద్దని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిసిపిఓ కమలాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ్మోహన్, సంబంధిత అధికారులు, ఇటుక బట్టీలు, హెూటల్, కిరాణ, క్లాత్ స్టోర్స్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 12:పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.

బుదవారం జిల్లా కలెక్టర్ బండారుపల్లి మోడల్ పాఠశాలలో నూతన 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభం లో భాగంగా విద్యార్దులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి మోడల్ పాఠశాలలో 2024-25 నూతన విద్యా సంవత్సరం నకు సంబంధించి గురువారం విద్యార్దులకు ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరుగు తుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై, పాఠశాల విద్యార్దులకు ఏక రూప దుస్తులులను, పాఠ్య పుస్తకా లను, పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభ రాణి , పాఠశాల ఉపాధ్యా యలు పాల్గొన్నారు.

# ఎంపీటీఎస్ బరిగలపల్లి లో విద్యార్థులకు, తల్లి దండ్రులకు పుష్పగుచ్ఛా లతో ఆహ్వానించిన, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 12: పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా ములుగు మండలంలోని, బరిగలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న , ఏ ఏ పీ సి చైర్ పర్సన్ శ్రీమతి కాగిత పద్మ, కుమారస్వామి ,గ్రామ పంచా యతీ కార్యదర్శి అనిల్, విద్యార్థులను వారి తల్లిదండ్రు లను, పుష్పగుచ్ఛాలతో ఆహ్వా నించడం జరిగింది. ఈ విధంగా ఆహ్వానించడం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో, ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు , ఉచిత పాఠ్య పుస్తకాలు కమిటీ వారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వము అనేక సదుపా యాలు కల్పిస్తూ, విద్యార్థులకు 2 జతల బట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కులు ( వర్క్ బుక్కులు), వీటితో పాటు ఉదయం టిఫిన్, రాగి జావ, మధ్యాహ్న భోజనం, (వారానికి మూడు గుడ్లు ) అందించడం జరుగుతుంద న్నారు. దీనితో సమానంగా మన పాఠశాలలో అన్ని రకాల సంస్కారాలతో కూడిన, విద్య అందించడంతో పాటు, అనేక రకాల సహ పాఠ్య కార్యక్ర మాలైన ఆటలు,పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడం జరుగుతుంద న్నారు. మన పాఠశాలలో ప్రతి సంవత్సరం ఐదవ తరగతి , నాలుగవ తరగతి విద్యార్థులు పై చదువులకు గురుకుల, మోడల్ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యా ర్థులు మాత్రమే పై చదువులలో రాణిస్తున్నారన్నారు. ఉన్నత స్థాయిలో



రాణించాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికి మాత్రమే సాధ్యమ న్నారు. ఇంకా ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రు లైన మౌనిక, స్వప్న, శ్రీధర్, వీరమ్మ, వరలక్ష్మి,సమ్మక్క లక్ష్మి, లలిత,అనసూర్య, గున్నక్క తదితరులు పాల్గొ న్నారు.

# పాఠ్య పుస్తకాల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంచార్జ్/జూన్ 12:-

చిన్నంభావి మండలం గడ్డ బస్వాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్కూల్ యూనిఫార్మ్ మరియు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఇందులో భాగంగా నాణ్యమైన విద్యను మంచి సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల మెరుగుపరుస్తూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్,అంగన్వాడీ టీచరు వేణమ్మ, ఆయా పుష్పవతి,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా.పుట్టిన రోజు వేడుక జరుపుకున్న రమావత్ రాజ్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి//

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం కోలు ముంతల పహాడ్ గ్రామ వాస్తవ్యులు అయినటువంటి రమావత్ రాజ్ కుమార్ యొక్క పుట్టిన రోజు వేడుక హైదరాబాద్ లో మిత్రులతో జరుపుకున్నారు ఈ కార్యక్రమములో శ్రీశైలం, రఫీం ,రాజు ,రవి ,వంశీ, ప్రసాద్, సుధాకర్ చింటూ,పాల్గొన్నారు

# ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చౌటుప్పల్ సర్వసభ్య సమావేశం సంఘం అద్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశములో సంఘ కార్యదర్శి సంఘ జమా ఖర్చులు , అంచనా ఆదాయాలు, బ్యాలెక్స్ షీట్ చదివి వినిపించగా సర్వసభ్య సమావేశ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు . సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని,ఈ క్రింది తిర్మాణాలు చేశారు సంఘ అద్యక్షలు మాట్లడుచూ సంఘ టర్నోవర్ 8 కోట్ల రూపాయలతో నడుస్తున్నదని సభ్యులు తెలియజేశారు. సంఘం 70 లక్షల లాబాల బాటలో ఉన్నదని,రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నమని తెలిపారు. సంఘం ద్వారా (14)వరిదాన్యం కొనుగోలు ఏర్పాటుచేసి 2.22.342 క్వింటల్ల వరిదన్యం కొనుగోలు చేశారని తెలిపారు.తీర్మాణాలు1)సంఘం ద్వారా ఇచ్చే పంట ఋణాలు ఒక లక్ష రూపాయల ను రెండు లక్షలు ఇవ్వమని తీర్మానించారు.2)వారిదాన్యం అమ్మే రైతులు ఒక ఎకరాకు ఎనభై బస్తాలు మాత్రమే ఆన్లైన్ లో తీసుకుంటున్నదని అలా కాకుండా ఎకరాకు 95 బస్తాలు ఆన్లైన్లో తీసుకోవాలని కోరారు.3)రైతులకు సకాలంలో సబ్బిడి జింక్,జిలుగు విత్తనలు ప్రభుత్వం అందజేయాలని తీర్మానించారు.4)ప్రభుత్వం సన్న ఓడ్లకు మరియు దొడ్డు వడ్లకు కూడా బొనస్ ఇవ్వమని తీర్మానించారు.5)ఎస్.లింగోటం గ్రామములో ఉన్న పాత సొసితిని తిరిగి ఏర్పాటు చేయాలని తీర్మానించారు.6) సంఘ గోదాం పై ఆడిటోరియంని ఏర్పాటు చేయాలి. 7)ఏం.ఎస్. పి స్కిం కింద ఎస్.లింగోటం లో నూతనముగా 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేయాలి.ఈ యొక్క సమావేశానికి సంఘ ఉపాధ్యాక్షులు చెన్నాగోని అంజయ్య గౌడ్, డైరక్టర్లు బొరేం నర్సిరెడ్డి దుర్క కృష్ణ పబ్బతి వెంకటేశం ,దొడ్డి శ్రీ శైలం బొడ్డు పద్మ సపిడి వెంకటరెడ్డి బాత రాజు సాయిలు దౌడి బాలరాజు దుబ్బాక శ్రీదర్ ,మాజీ జెడ్పీటీసీ పేదింటి బుచ్చిరెడ్డి %వఇ% మార్కెట్ చైర్మన్

# బోనాల మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న...




ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల మహెూత్సవంలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ,, ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అనంతరం ఆలయ కమిటీ వారు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే విజయరమణ రావుకి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు, డ్రెస్సులు పంపిణీపాల్గొన్న వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి






ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను గ్రామీణ ప్రాంతంలో బలోపేతం చేయడం కోసం , మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల, కంటే ఎక్కువ మార్కులు సాధించడం సంతోషకరమైన విషయమని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రేపటి విద్యార్థులే దేశ ప్రగతికి పురోగమిగా నిచ్చే గొప్ప వ్యక్తులుగా మారతారని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులు కష్టపడి ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న వారి శ్రమను వృధా చేయద్దని వారు విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది. . రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టి ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేకూర్చే విధంగా ఆయా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు చొర తీసుకోవాలని సూచన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లు సద్గుణ చారి, చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా కలెక్టర్ గౌతమ్

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 12, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ విచ్చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు పునః ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు 12 కోట్ల రూపాయలు మంజూరీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ,యూనిఫామ్స్ లను విద్యార్థుల కు పంపిణీ చేశారు. తమ పిల్లలను ఉన్నత విద్య వైపు మళ్ళించి ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలని సూచించారు. గ్రామ పెద్దల సహకారంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం వలన ఉన్నత స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందువలన తమ పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడితో చదువు సంస్కారం రాదని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా మంచి విద్యను అందిస్తారని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పాఠశాలలో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేశారు. ఆడపిల్లలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, మగ పిల్లలు కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివేందుకు గ్రామ పెద్దలు,పిల్లల తల్లిదండ్రుల సహకారం అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ... పునః ప్రారంభ పాఠశాలకు వచ్చిన వారికి శు భాకాంక్షలు తెలిపారు.మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గత సంవత్సరం ఈ పాఠశాల నుండి 10 పాయింట్స్ వచ్చాయని





అదే స్ఫూర్తితో ఇంకా చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నాను . ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమై విద్య అందిస్తున్నామని తెలిపారు. అవగాహన కలిగిన ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పాఠశాలలు తయారు చేయడం జరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివరావు, స్పెషల్ ఆఫీసర్ రేఖ మేరీ, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎమ్మార్వో శైలజ, ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.